నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 14, అక్టోబర్ 2024 పేజీలు - 8


# నేడు జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

నల్గొండ జిల్లా బ్యూరో

నేటికి జిల్లాలో గుర్తించిన 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎట్టి పరిస్థితులలో ప్రారంభించాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ఆర్డీవోలు, తహసిల్దార్లను ఆదేశించారు. ఆదివారం ఆయన దాన్యం కొనుగోలు కేంద్రాల విషయమై జిల్లాలోని ఆర్డీవోలు, తహసిల్దార్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వానకాలం పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు నల్గొండ జిల్లాలో (375) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని, అయితే మొదటి విడుతన (325) కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేసి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని, గతంలో నిర్దేశించిన మేరకు సోమవారం లోగా సాయంత్రం లోగా (325)కు (325) ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎట్టి పరిస్థితులలో ప్రారంభించాలని ఆదేశించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గన్ని బ్యాగులతో పాటు, అవసరమైన టార్పాలిన్లు (4) తూకం కొలిచే యంత్రాలు, (2) తేమ కొలిచే యంత్రాలు, రైతులు వేచి ఉండేందుకు టెంట్, కుర్చీలు, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ విషయంలో ఆర్డీవోలు, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ప్రత్యకించి చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ఆదివారం నాటికి అన్ని మండల కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తి కావాలని, సోమవారం సాయంత్రం లోపు అన్ని చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు, కొనుగోళ్ళు సైతం ప్రారంభించాలని చెప్పారు. రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇదివరకే నల్గొండ సమీపంలోని ఆర్జాల వావి వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని, ఆర్జాల బావి కోనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకె (100) మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడించారు. డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఆర్‌డిఓలు, తహశీల్దార్లు, డిపిఎంలు, ఏపిఎంలు, సహకార శాఖ అసిస్టెంట్ సబ్ రిజిస్ట్రార్లు, మార్కెటింగ్, వ్యవసాయ తదితర శాఖల అధికారులు ఈ టెలికాన్ఫరేన్స్‌కు హాజరయ్యారు.

## యాదాద్రి ఆలయంలో

# ఏకాదశి లక్ష పుష్పార్చన పూజలు



### యాదాద్రిలో భక్తుల రద్దీ

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామి అమ్మవారు లకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు ఆలయ అర్చకులు సుమారు గంట పాటు,ప్రధాన ఆలయంలోని ప్రధాన ఆలయ ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు చేపట్టారు. వేదపండితుల,వేద మంత్రోచ్చారణ చేత, సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను తెలియజేశారు. ఆదివారం సెలవు దినం కావడంతో అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుని ఆలయంలో వివిధ ఆర్జితపూజల్లో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించు కున్నారు. ఆదివారం రోజు మల్లెల నర్సింగ్ రావు రేణు క. నాచారం వాస్తవ్యులు అయిదు వెండి కలశములు కార్య నిర్వహణఅధికారి భాస్కర రావు ద్వారా ఆలయమునకు అందజేసినారు. గోపురమునకు బంగారు తాపడము నిమిత్తం ఎం.నవీన్ కుమార్ రూ.77,985.00 చెక్కు రూపేణ డోనార్ సెల్‌నకు అందజేసినారు.

## రూ.లక్షలు వెచ్చించి లక్ష్యంగా వదిలేసి

# ప్రారంభానికి నోచుకోని పల్లె దవాఖాన

## దావఖాన చుట్టూ పిచ్చి మొక్కలు



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : జిల్లాలో పలు ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతుండటంతో శాశ్వత భవనాలు నిర్మించారు. ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించి కార్యాలయాలను నిర్మించినా ప్రారంభించకపోవడంతో అలంకార ప్రాయంగా మారాయి.దీంతో ఇప్పటికే ఆ ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. గ్రామాల్లో వైద్య సేవలు విస్తరించేలా, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు ప్రభుత్వం నిర్మించింది.దీంతో పాటు పల్లె దవాఖానలను నిర్మించిన వాటిని ప్రారంభించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారు. దీంతో సొంత భవనాలు కలిగి ఉన్న అద్దే భవనాల్లో కొనసాగుతుండటం పలు విమర్శలకు తవిస్తోంది. శాలిగౌరారం మండలంలోని చిత్తలూరులో నిర్మించిన పల్లె దవాఖన ప్రారంభానికి నోచుకోక వృధాగా మారింది. వర్షాలు పడుతుండడంతో దవాఖన చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగిపోయి పాడుబడ్డ భవనాలల తయారవుతుందని అంటున్నారు. సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ ప్రారంభించటానికి నోచుకోవడం లేదు. దీంతో విధులు నిర్వహించేందుకు సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం స్పందించి సంబంధిత అధికారులను ఆదేశించి చొరవ తీసుకొని పేద ప్రజల కొరకు నిర్మించిన పల్లె దవాఖన అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# మర్రిగూడ వైన్స లిక్కర్ దందా..!

- బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న శ్రీ సాయి వైన్స్
- ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆశయాలకు విరుద్ధంగా నడుస్తున్న వైనం
- బస్తాలలో బాటిల్స్ - వందల కొద్ది కాటన్‌లు గొలుసు దుకాణాలకు తరలింపు
- మండలంలో పడగ విప్పిన చీకటి దందా - తలలు పట్టుకుంటున్న మహిళా మణులు







మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలో బెల్ట్ షాపులు నిర్వహించొద్దని గత కొన్ని నెలలుగా నియోజకవర్గంలో బెల్టు షాపులను మూసివేస్తున్నారు. ఈ మహత్తర కార్యక్రమానికి సంబంధించి గ్రామ కమిటీలను నియమించడం జరిగింది. దానికి విరుద్ధంగా మండల కేంద్రంలోని శ్రీ సాయి వైన్స్ నుండి బెల్టు షాపులకు కోటర్ పై 20 రూపాయలు ఫుల్ బాటిల్ పై 100 రూపాయలు కమిషన్ తీసుకుని నిర్వహిస్తున్నట్లు అక్కడికి వచ్చిన మందుబాబులు పేర్కొన్నారు. దసరా పండుగ వేళ ఇంకా మాకు ఎటువంటి అడ్డు అదుపు లేదని మండలంలోని బెల్టు షాపులకు కాటన్ల కొద్ది బీర్లు, బస్తాల సంచులలో కోటర్ సీసాలు జోరుగా శ్రీ సాయి వైన్స్ నుండి బహిరంగానే విక్రయిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలను పట్టించుకోకుండా బెల్టు షాపులను ప్రోత్సహించడంపై ఆంతర్యం ఏమిటనే ప్రశ్నలు మండల వ్యాప్తంగా వెల్లువెత్తుతున్నాయి. మండల వ్యాప్తంగా ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత ఉన్న సమయంలో మూడు వైన్స్ దుకాణాలు ఒకే కాంపౌండ్ లో ఎందుకు ఉన్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే బెల్ట్ షాపులపై రాజగోపాల్ రెడ్డి ఒకవైపు ఉక్కు పాదం మోపుతుంటే దానికి విరుద్ధంగా మర్రిగూడ వైన్స్ బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ జోరుగా లిక్కర్ సప్లై చేస్తున్నారు. వైన్ షాప్ లో దొరకని మద్యం బెల్టు షాపులలో ఎలా దొరుకుతుందని ప్రశ్నలు ఉన్నాయి. ఏదేమైనా మండలంలో బెల్టు షాపుల రూపంలో చీకటి దందా తెరపైకి వస్తుందని మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించి స్థానిక వైన్స్ దుకాణం పై కఠిన చర్యలు తీసుకోవాలని మండల యువత కోరుకుంటుంది.

సూర్య



# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

## సామాజిక కార్యకర్త సంతోష్ యాదవ్



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : క్రీడలు వ్యక్తిగత వికాసంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకొని ముత్యాలమ్మ రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. గెలిచిన వారికి ప్రథమ బహుమతి 11116, ద్వితీయ బహుమతి 5116 రూపాయలు సంతోష్ యాదవ్ అందజేశారు. గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు సంతోష్ యాదవ్ చురుకుగా చేస్తున్నారని గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

# ఘనంగా దసరా పండుగ వేడుకలు



రాజాపేట, మేజర్‌న్యూస్ : రాజాపేట మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం దసరా పండుగ ఉత్సవాలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ దసరా పండుగలు జరుపుకున్నారు. కొత్త బట్టలు ధరించి పాలపిట్టను దర్శించుకుని ఊరు వాడ ముస్తాబై శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయాల కు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జమ్మిఆకులు తీసుకుని ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ నమస్కారంతో దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

**నూతనకల్ :** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని ప్రజలు దసరా పండుగ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుధ పూజ నిర్వహించిన అనంతరం మైసమ్మ తల్లికి యాటపోతులను, సొరకాయలను బలిహారన చేసి తమ మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం జమ్మి చెట్టుకు షమీ పూజ నిర్వహించి తమ కోరికలు తీర్చాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఆయుధ పూజ నిర్వహణ ప్రదేశం నుండి జమ్మి చెట్టుకు పూజ చేయడానికి ఊరేగింపుగా వెళ్లే కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై మహేంద్రనాథ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తగిన జాగ్రత్తలను తీసుకున్నారు. కాగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన దుర్గామాత శోభాయాత్రను ఘనమైన కోలాటాల నడుమ, భజనలు చేస్తూ ఉయ్యాలలు ఊగుతూ, నృత్యాలు చేస్తూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, భక్త ప్రజలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందిపుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృాఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృాఎష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ - బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృాఎష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృాఎతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృాఎద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది. ఆ బాధలు ఏంచేస్తే పోతాయో లక్ష్యం నిర్ణయించుకోవాలి. బాధలు లేని సమాజం కోసం పాటు పడాలి. ఏదీ తనంత తానై నీదరికిరాదు శోధించి సాధించాలి అదే ధీరగుణం అంటాడు శ్రీశ్రీ. అందుకే ఆదర్శ సమాజ నిర్మాణానికి అందరం అంకితమవుదాం. అలిశెట్టి ప్రభాకర్ అన్నట్టు అన్నం ముద్దలాంటి ఆశయాన్ని అందరం కలిసి, పంచుకుందాం. యుద్ధరంగమైన జీవితాన్ని ఒక్కటిగానే ఎంచుకుందాం.

# జీఎస్టీ

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః జీఎస్టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది. కేంద్ర పన్నుల విధానానికి వ్యతిరేకంగా వస్త్ర వ్యాపారులు బంద్ పాటించారు. వివిధ రకాల నిరసనలు తెలువుతున్నారు. వస్త్ర పరిశ్రమలో వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాలు కొంటే ఒక పన్ను విధానం, దాటితే మరొక పన్ను విధించటం వల్ల పన్నులు భారంగా పరిణమించనున్నాయి. ముఖ్యంగా చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి జీఎస్టీ భారంతో చేనేతరంగం మరింత రక్షణ లేకుండాపోయే ప్రమాదం ఉంది. బీడీ పరిశ్రమ దివాళా తీసి లక్షలాదిమంది బీడీ కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడతారు. పాత పన్నుల విధానంలో 18శాతం పన్ను చెల్లిస్తున్నారు. ఇప్పుడు 28శాతానికి పెరగడం వలన అమ్మకాలు పడిపోతాయి. పరిశ్రమలు మూతపడతాయి. కాబట్టి బీడీ పరిశ్రమను జీఎస్టీ నుండి మినహాయించాలనే కోరిక సమంజసమైనదే. ఒకప్పుడు పాలకులు చిన్న పరిశ్రమలను పెద్ద పరిశ్రమల పోటీ నుండి కాపాడేందుకు ప్రత్యేకమైన పన్ను రాయితీలు ఇచ్చేవారు. ఇప్పుడు టర్నోవర్‌ను నామమాత్రంగా పెంచి పన్ను భారాల నుండి మినహాయింపు లేకుండా చేశారు. పన్నుల భారం, కార్పొరేట్ సంస్థల పోటీ తట్టుకోలేక పరిశ్రమలు మూతపడతాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరొకవైపు జీఎస్టీ అమలు వలన లక్షల ఉద్యోగాలు వస్తాయని ఊదరగొడుతున్నారు. పాలకులు నిరుద్యోగులను భ్రమలకు గురిచేస్తున్నారు.

దేశంలో ఇప్పటికి 60శాతం మందికి పైగా వ్యవసాయం మీద ఆధారపడి పనిచేస్తున్నారు. ఈ రంగం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. పంటలకు గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జీఎస్టీ వ్యవసాయ రంగాన్ని కూడా విడిచిపెట్టలేదు. గతంలో అన్ని రకాల ఎరువుల మీద వ్యాట్ 5శాతం మాత్రమే ఉండేది. వస్తుసేవల పన్నులు అమలు అయితే అదనంగా 7శాతం పన్ను పెరుగుతుంది. అదే స్థాయిలో ఎరువుల ధరలు కూడా పెరుగుతాయి. క్రిమి సంహారక మందుల మీద 18శాతానికి పన్నులు పెరుగుతాయి. గోరుచుట్టుపై రోకటిపోటులాగా ఇప్పుడు జీఎస్టీ పన్నుల వలన రైతు నెత్తిన అప్పులు పెరుగుతాయి. ప్రజలెవ్వరూ కోరకుండా పన్నుల విధానాలలో పాలకులు మార్పులు ఎందుకు చేస్తున్నారు? అసలు దేశమంతా ఒకే పన్ను పద్ధతి పాటించాలని ఎవరు బలవంత పెట్టారు? కేంద్ర పాలకులు కార్పొరేట్ శక్తుల పంచన చేరారు. ముందు రిటైల్ రంగంలో సంస్కరణలు చేశారు. వాల్‌మార్ట్ లాంటి సంస్థలకు స్వదేశీ గుత్త సంస్థలకు తలుపులు తెరిచారు.

కార్పొరేట్ పంజరంలో చిక్కిన అధికార పార్టీ చిలుకలు ఒకే దేశం ఒకే పన్ను ఉండాలనే చిలుక పలుకులు పలికారు. ప్రజలకు లాభం జరుగుతుందని ప్రచారం చేశారు. ఏకాభిప్రాయ సాధన పేరుతో అనేక ప్రయత్నాలు చేసి, పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ ద్వారా ఒకే పన్ను ఆమోదింపజేసుకున్నారు. ఫెడరల్ వ్యవస్థపై వేటు వేశారు. గతంలో పన్నుల వ్యవస్థ కేంద్రం చేతిలో ఉండాలా రాష్ట్రం చేతిలో ఉండాలా అని రాజ్యాంగ నిర్మాతలు చర్చించి ప్రత్యక్ష పన్నులు కేంద్రం, పరోక్ష పన్నులు రాష్ట్రాలకు హక్కు భుక్తం చేశారు. ఒకే పన్ను విధానం రావడంలో కేంద్రం ముందు రాష్ట్రాలు సాగిలపడే పరిస్థితి వచ్చింది. వస్తుసేవల పన్నును నిర్ణయించడానికి జీఎస్టీ కౌన్సిల్ ఏర్పడింది. గతంలో పరోక్ష ప్రత్యక్ష పన్నుల వసూలు ఉండేది. ఇప్పుడు మొత్తం పన్నులను మూడు కేటగిరీలుగా విభజించి పన్నులు వేయాలని నిర్ణయించారు. జీఎస్టీ సమావేశానికి హాజరైన రాష్ట్ర మంత్రి తారక రామారావు కొత్తచట్టం వలన రూ. 11వేల కోట్ల భారం తెలంగాణపై పడుతుందని తెలిపారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఇన్ని భారాలు పడితే దేశ ప్రజలపై ఎంత భారం పడుతుందో తలుచుకుంటేనే కడుపు తరుక్కుపోతోంది. ముందూ వెనకా ఆలోచించకుండానే టీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రం అడిగిందే తడవుగా జీఎస్టీని ఆమోదించిన ఫలితంగా ప్రజలపై పెద్ద ఎత్తున భారాలు పడుతున్నాయి. వస్తుసేవల పన్ను విధానంలో మార్పులు జరగాలంటే కేంద్రానికి ఇష్టం లేకుండా ఏదీ జరగదు. కౌన్సిల్‌లో 75శాతం మంది ఆమోదిస్తేనే అమలు జరుగుతుంది. కానీ మొత్తం రాష్ట్రాల ఓటు విలువ 66.6శాతం మాత్రమే. అందుకే టీఆర్ఎస్ ప్రభుత్వం చేతిలో ఉన్న హక్కును పోగొట్టుకొని, బీడీ పరిశ్రమకు మిషన్ భగీరథకు పన్ను మినహాయించాలని కోరడం అత్యంత విచారకరం. జీఎస్టీ అమలు కాకముందే రాష్ట్రాల మీద కేంద్రం పెత్తనం పెరిగింది. భవిష్యత్‌లో ఇంకా పెరుగుతుంది. తెలంగాణలో పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేశామని బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వాస్తవాలు ఏమిటో బయటపెట్టారు. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏంలాభం? జీఎస్టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ ః ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే... వారి కృాఎషి మొత్తం ప్రకృాఎతి సంపదను.

# ఆధ్యాత్మిక శోభతో వెల్లువిరిసిన దేవాలయాలు



మునగాల, మేజర్‌న్యూస్ : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు అయిన శనివారం విజయదశమి దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని అమ్మవారి దేవాలయాలు మొత్తం ఆధ్యాత్మిక శోభతో వెల్లువిరిసాయి. భక్తులు ఉదయాన్నే దేవాలయానికి చేరుకొని తాము చేస్తున్న పనులు ఈ సంవత్సరం మొత్తం విజయవంతం కావాలని అమ్మవారిని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ కనకదుర్గ మల్లేశ్వర స్వామి దేవాలయంలో గ్రామ పెద్దలు జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి పాలపిట్ట చూసేందుకు గ్రామ శివారులో ఉన్న సాగర్ హెడ్ రెగ్యులేటర్ వరకు నడుచుకుంటూ వెళ్లి పాలపిట్టను చూసి చిన్న పెద్ద తేడా లేకుండా ఆనందోత్సాహాల మధ్య ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లపాటి శ్రీనివాస్, దేవరం వెంకటరెడ్డి, జానకి రెడ్డి, జైపాల్ రెడ్డి, గిరి, నాగేశ్వరరావు, కాకర్ల వెంకటేశ్వర్లు, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారత జాతీయ మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు దినం



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ పోలీస్ స్టేషన్లో సమాచార హక్కు, మానవహక్కు- లా సమితి ఆధ్వర్యంలో భారత జాతీయ మానవ హక్కుల ఏర్పాటు దినం, సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిన దినాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బీసన్న, ఎస్ఐ సంపత్ గౌడ్‌లతో కలిసి సమాచారహక్కు, మానవహక్కు- లా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కన్నెకంటి క్రాంతి కుమార్ కేక్ కటింగ్ చేశారు. అనంతరం స్థానిక యూత్ హాస్టల్‌లో సమాచార హక్కు,-మానవ హక్కుల- లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కన్నెకంటి క్రాంతి కుమార్ మాట్లాడుతూ భారత జాతీయ మానవ హక్కుల కమిషన్ 1993లో భారత పార్లమెంట్, మానవ హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం అక్టోబర్ 12న ఏర్పడిందని అన్నారు. రాజ్యాంగబద్ధంగా చట్టబద్ధంగా ప్రజలకు కల్పించిన హక్కుల రక్షణ బాధ్యత ధ్యేయంగా ఈ చట్టం పనిచేస్తుందని తెలిపారు. దేశంలోని ఏ వ్యక్తి అయినా స్వేచ్ఛగా బతికే హక్కు ఉందని, అతని హక్కులకు భంగం కలిగించిన, అన్యాయంగా ఎన్కౌంటర్ల పేరిట చంపిన, ప్రశ్నించేందుకు రాజ్యాంగం జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు. తప్పు చేసిన ఏ వ్యక్తినైనా చట్టపరంగానే శిక్షించాలి కానీ చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఏ విధమైన చర్యలకు పాల్పడరాదని, అలాంటి పరిస్థితులు తలెత్తినప్పుడు మానవ హక్కుల కమిషన్ సుమోటోగా స్వీకరించి విచారిస్తుందని తెలిపారు. సమితి రాష్ట్ర కోశాధికారి జి.శివశంకరాచారి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం బిల్లు కోసం మే 2005 లో జాతీయ సలహా మండలి (ఎన్ఎసి) ఆమోదించబడి అక్టోబర్ 12న పూర్తిగా అమలులోకి వచ్చిందని తెలియజేశారు.ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల నుంచి సమాచారాన్ని అడిగి తెలుసుకునే అధికారమే సమాచార హక్కు చట్టం అని, ఈ చట్టాన్ని ఉపయోగించుకొని సామాన్యులు సైతం ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు అని దీని ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సహాయ పౌర సమాచార అధికారి అప్పిలేట్ అధికారుల పేర్లు వారి ఫోన్ నెంబర్లను ప్రజలకు కనిపించే విధంగా బోర్డు మీద స్పష్టంగా రాసి ఉంచాలని అన్నారు. సమాచార హక్కు చట్టంలో మొత్తం 6 అధ్యాయాలు31 సెక్షన్ల ఉన్నాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో సమాచార హక్కు, మానవ హక్కు- లాసమితి కార్యదర్శి నజీర్, దాసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శత్రువు నాయక్, రాందాస్, భద్రయ్య, విజయ్, బాలకాశి, శ్రీనివాస్, శీను తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : దసరా పండుగ శుభ సందర్భంగా మండలంలోని టీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నివాసమునకు వెళ్లి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయనకు జమ్మిపెట్టి అలాయ్ బలై తీసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ రామన్నపేట మండలంలోని ప్రజలందరికీ మంచి జరగాలని సుఖ సంతోషాలతో ఉండాలని పాడి పంటలు మంచిగా పండాలని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, ఎన్నారం మాజీ సర్పంచ్ మెట్టు మహేందర్ రెడ్డి, నాయకులు కన్నెబోయిన బలరాం, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, ఉయ్యాల బిక్షం, ఆవనగంటి నరసింహ, గొలుసుల సత్తి, కర్రె శ్రీనివాస్, నర్ర విజయ్, కళ్లెం స్వామి, పులిగిల్ల పరమేష్, పావురాల నరసింహ, శేఖర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

***రామన్నపేట :*** మండల కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామాలల్లో దసరా పండుగను భక్తి శ్రద్ధలతో ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం జమ్మీచెట్టుకు ఆయుధాల పూజలు నిర్వహించి ఒక్కరికొకరు జమ్మీ ఇచ్చుకుంటు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



***వలిగొండ :*** మండల పరిధిలోని పులిగిల్ల మధిర గ్రామం గోలిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కంచి రాములు మండల ప్రజలకు, పులిగిల్ల గోలిగూడెం గ్రామ ప్రజలకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కంచి రాములు విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని పథకాలు అందుకుంటారని అంతేకాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి పాలనలో మండల ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ప్రజా సేవే నా ధ్యేయమని ప్రజల కోసమే పని చేస్తానని స్థానిక సంస్థ ఎన్నికల్లో నాకు టికెట్ ఇస్తే ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ఉన్నానని ఆయన తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఆ ప్రభుత్వంలో పనిచేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని కంచి రాములు తెలిపారు.



***వలిగొండ :*** మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగాపురం సతీష్ గౌడ్ మండల ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు తెలిపి అనంతరం సతీష్ గౌడ్ మాట్లాడుతూ భువనగిరి ఎమ్మె ల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించినందుకు మండల ప్రజలకు ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు. అనిల్ కుమార్ రెడ్డి సారాధ్యంలో మండల ప్రజలు అన్ని విధాలుగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన భగవంతుని ఆయన కోరుకున్నారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు అన్ని పథకాలు అందుకుంటారని ప్రజా పాలనే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయు ధాలని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం తోటే ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రజలే నా లక్ష్యం అని ప్రజల కోసం పనిచేస్తానని ప్రతిక్షణం సమస్యలపై స్పందించి సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడుతాడని ఈసారి పార్టీ అధిష్టానం అవకాశం ఇస్తే నేను కూడా ప్రజాసేవ చేయడానికి ముందు ఉంటానని సతీష్ గౌడ్ తెలిపారు.

# స్వామివారి సేవలో ప్రముఖులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఆదివారం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మల్ రెడ్డి రంగారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి భాస్కర్ రావు, కార్యనిర్వహణాధికారి వారి ఆధ్వర్యంలో దర్శన, వేదాశీర్వచనం ఏర్పాట్లు అర్చకులు వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేసినారు.

# అనిత కుటుంబానికి చిన్ననాటి మిత్ర బృందం ఆర్థిక సహాయం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట ప్రభుత్వ పాఠశాల 2001-02 ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ తోటి విద్యారిని చిక్కిల్ల అనిత భర్త అంజనేయులు గత కొద్దిరోజుల క్రితం చనిపోయారు. అట్టి విషయం తెలుసుకున్న అనిత చిన్ననాటి మిత్రబృందం అనిత వాళ్ళ స్వగ్రామం సల్వాపూర్‌కు వెళ్లి ఆమెకు ధైర్యం చెప్పి వారికి తోచిన సహాయంగా తోటి మిత్రుల ద్వారా జమచేసిన మొత్తం 31 వెయ్యి రూపాయలను ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గుడ్ల నరేష్ కుమార్, బోగ రమేష్, హేమలత, విజయలక్ష్మి, స్వప్న, శివగీత, తోటి విద్యార్థులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అలాయి బలాయి కార్యక్రమంలో పాల్గొన్న రమణ ముదిరాజ్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : హైదరాబాదులో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆదివారం జరిగిన అలాయ్ బలాయ్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపి మత్స సెల్ తెలంగాణ స్టేట్ కో కన్వీనర్ ఎల్.వి.రమణ ముదిరాజ్ మాట్లాడుతూ హర్యాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ గత 19 సంవత్సరాలుగా ప్రతి దసరా పండుగకు తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలతో రాజకీయ పార్టీలకు అతీతంగా వర్గాలకు అతీతంగా అందరిని పిలుచుకొని ఆత్మీయంగా అలాయ్ బలాయ్ కార్యక్రమం నిర్వహిస్తున్న గొప్ప మనిషిని కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు విందులో తెలంగాణ షడ్రుచులు రుచి చూపిస్తూ అందరిచే శభాష్ అనిపించుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఇట్టి కార్యక్రమంలో అన్ని కులాల కులవృత్తులతో స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా మత్స్యకారుల తరఫున ఫిష్ స్టాల్ ను ఏర్పాటు చేసి చేపలను ప్రదర్శించగా వచ్చిన అతిథులు చూసి ప్రశంసించడం జరిగిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధ మల్ల ఆనంద్ గౌడ్, నల్లగొండ బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, పాముల అశోక్ ముదిరాజ్, బొమ్మకంటి లింగస్వామి, రుద్రాక్షి నాగరాజు, బొర్రా మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకనకదుర్గాదేవి శోభాయాత్రలు





మునగాల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో దేవీ శరన్నవరాత్రులు సందర్భంగా ఏర్పాటుచేసిన శ్రీదుర్గాదేవి అమ్మవారు తొమ్మిది రోజుల పాటు భక్తుల నుండి పూజలు అందుకోగా చివరి అయిన శనివారం శ్రీదుర్గాదేవి అమ్మవారి శోభాయాత్రలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని నాయుడు బజార్లో ఏర్పాటుచేసిన శ్రీదుర్గాదేవి మండపం వద్ద ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ శోభా యాత్రలో యువతీ యువకుల డాన్సులు, కోలాటాలు, డీజే సౌండ్, నృత్యాలు మధ్య కోలాహలంగా గ్రామ పురవీధుల్లో ఊరేగిస్తూ గ్రామ శివారులో ఉన్న సాగర్ ఎడమ కాలువలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమాలలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి వేడుకల్లో ఎంపీ



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తన సొంత గ్రామమైన తుంగతుర్తి నియోజకవర్గంలోని శాలిగౌరారం మండలం తిరుమలరాయినిగూడెంలో నిర్వహించిన విజయదశమి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఆయుధ పూజల్లో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రజాపాలన వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా దసరా పండగ జరుపుకుంటున్నామని అన్నారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం ప్రజలు తమ కుటుంబంపై చూపిస్తున్న ప్రేమకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో దసరా పండగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## సిమెంట్ పరిశ్రమను నిలిపివేయాలని

# ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతులు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట నెలకోల్పలనుకుంటున్న ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును నిలిపి వేయాలని కోరుతూ ఆదివారం నకిరేకల్ లో రామన్నపేట అఖిలపక్షం ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ డ్రైపోర్టు పేరుతో భూములు కొనుగోలు చేసి కాలుష్య అంబుజా సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు చేయడం మూలంగా ప్రజా ఆరోగ్యానికి తీవ్ర నష్టం వాటిలే ప్రమాదం ఉందని, పంటలు



నష్టపోతాయని భవిష్యత్ తరాలు ఇబ్బందులు ఎదుర్కొంటాయని, పరిశ్రమ ఏర్పాటు నిలుపు దలకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు విన్నవించారు. ఈసందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం స్పందిచి మాట్లాడుతూ తాము ప్రజల పక్షాన మామద్దతు ఎప్పుడు ఉంటుందని, పూర్తి సహకారం ఉంటుందని ప్రజాభిప్రాయ సేకరణలో అందరూ వ్యతిరేకించాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి మల్లారెడ్డి, పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ జల్లెలపెంటయ్య, కోకన్వీనర్ ఎండి రెహన్, కాంగ్రెస్ నాయకులు పూస బాలనర్సింహ, గోదాసు పృథ్వీరాజ్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ, సిపిఐ మండల సహయ కార్యదర్శి ఎర్ర రమేష్, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మామిడి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, గర్థాసు వెంకటేశం, పెద్దబోయిన వెంకటేశం, ఎండినాసార్,గురుజల అంజీ రెడ్డి, బాలగోని గణేష్, ఎర్ర శేఖర్, టిడిపి నాయకులు ఫజల్ బేగ్, బావండ్లపల్లి బాలరాజు, గోపగోని సహదేవ్ పాల్గొన్నారు.

# సయ్యద్ బాబాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ గౌడ్



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా జిల్లా నాయకులు మహమ్మద్ సయ్యద్ బాబా జన్మదిన సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కీలకగా ఉండి ఎన్ఎస్ యుఐ యూత్ కాంగ్రెస్‌లో తనదైన శైలిలో విద్యార్థుల కోసం అహర్నిశలు పోరాడుతూ విద్యార్థుల సమస్యలే నా సమస్యలుగా ముందుండి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నిత్యం పోరాడుతూ పార్టీ కోసమే పనిచేసిన వ్యక్తి సయ్యద్ బాబా ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇన్ని రోజులుగా పనిచేస్తున్న సయ్యద్ బాబును గుర్తించి పార్టీలో సమచిత స్థానం కల్పించాలని కాంగ్రెస్ అధిష్టానని శ్రీనివాస్ గౌడ్ కోరారు.

# యాదాద్రి ఆలయంలో విజయ దశమి పూజలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రముఖ క్షేత్రమైన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో శనివారం సాయంత్రం జమ్మి పూజ కార్యక్రమం నిర్వహించారు. మొదటగా స్వామివారి ప్రధాన ఆలయంలో నారసింహుని సేవను ఆలయమాడవీధిలో ఊరేగించి, తూర్పు రాజ గోపురం ముందు స్వామి వారి ప్రత్యేక సేవ ఏర్పాటు చేసి స్వామి వారి ముందు, జమ్మి కొమ్మను ఏర్పాటు చేసి యాదాద్రి ఆలయ ప్రధానార్చకులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రములో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే.. అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, ఆలయ అధికారులు ఆలయ సిబ్బంది ఆలయ పోలీస్ సిబ్బంది ఈ పూజలో పాల్గొన్నారు. పూజ అనంతరం ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# దుర్గాదేవి పూజలో పాల్గొన్న ఏఎస్ఆర్ ఇన్ఫ్రా అధినేత సైదేశ్వర రావు

చింతలపాలెం, మేజర్‌న్యూస్ : దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చింతలపాలెం మండలం వజినేపల్లి గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలకు ఏ ఎస్ ఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత ఆవుల సైదేశ్వరరావు దంపతులు ముఖ్యఅతిథిగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సైదేశ్వరరావు మాట్లా డుతూ దుర్గాదేవి అనుగ్రహంతో ప్రజలందరూ సిరిసంపదలు, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని గ్రామంలోని రైతులందరికీ కలిసి రావాలని దుర్గాదేవిని



కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం తొమ్మిది రకాల నైవేద్యాలను దుర్గాదేవికి ప్రసాదంగా సమర్పించి, గ్రామంలోని భక్తులందరికీ పంపిణీ చేయడం జరిగింది. వేలంపాటలో అమ్మవారి చీరలను తొమ్మిది వేలకు కొనుగోలు చేసి, లక్కీ డ్రా నిర్వహించి గెలుపొందిన మహిళలకు చీరలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# పాండురంగారావు ఆధ్వర్యంలో రతన్ టాటా సంతాప సభ



కోదాడ, మేజర్‌న్యూస్ : భారత దేశ వ్యాపార దిగ్గజం, దానవంతుడు గుణవంతుడు అయినా ఇటీవల మరణించిన రతన్ టాటా సంతాప సభను మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తావరపు పాండురంగారావు ఆధ్వర్యంలో పట్టణ ప్రముఖులు ఆయన మిత్రమండలి సహకారంతో ఆదివారం రాత్రి పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రముఖులందరూ రతన్ టాటా చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వ్యాపారంలో నియమబద్ధంగా, నిస్వార్థంగా, నిజాయితీగా సంపాదించిన సొమ్ములో దేశం కోసం,పేద ప్రజల కోసం ఖర్చు చేసిన దయనీయుడు, ఆదాయం లో అరవై శాతం ప్రజల కోసం ఖర్చు చేసిన వ్యక్తి, మానవతా వాది మహానుభావుడు అని కొనియాడారు. భారత దేశ ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యాపార వేత్త అని, ప్రస్తుత సమాజంలోని వ్యాపారవేత్తలు కూడా దేశం కోసం ఆలోచించి బడుగు బలహీన వర్గాలకి, ఆర్థికంగా వెనుకబడిన వారి అభ్యున్నతికి పాటుపడుతూ ముందుకు పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిసి నెంబర్ మాజీ అధ్యక్షులు లక్ష్మినారాయణ రెడ్డి, వంగవేటి రామారావు, రావెళ్ల సీతారామయ్య,పైడి మీద సత్యబాబు వరప్రసాదరెడ్డి, కుదరవెల్లి బసవయ్య, మేకల వెంకట్రావు , క్లబ్ కార్యదర్శి బొల్లు రాంబాబు,పెదనాటి వెంకటేశ్వరరావు, రాయపూడి చిన్ని,కనగాల నాగేశ్వరరావు, జాస్తి సుబ్బారావు, పొడుగు హుస్సేన్, శ్రీరామ్ కవచం వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్.రాధాకృష్ణమూర్తి, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పందిరి నాగిరెడ్డి, గట్ల కోటేశ్వరరావు, గంటా సత్యనారాయణ, డా.రామారావు, వేముల వెంకటేశ్వర్లు, ముడియాల భారత్ రెడ్డి, అందె సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దసరా వేడుకలు

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలో శనివారం దసరా పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఇంట్లో బంధువులు కుటుంబ సభ్యులతో సందడి నెలకొన్నది. అమ్మవారి పూజలు జరుపుకున్నారు. సాయంత్రం రామాలయంలో జమ్మి చెట్టు పూజలు నిర్వహించారు. అనంతరం పాలపిట్ట దర్శనం చేసుకున్నారు. అదేవిధంగా 9 రోజుల పాటు పూజలు అందుకున్న దుర్గమ్మ తల్లి విగ్రహాలనుభక్తులు ఆయా కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఆయా కమిటీల మండపాల వద్ద కట్టిన చీరలు వేలంపాటలు పాడేందుకు భక్తులు పోటీలు పడ్డారు.



# అంగవైకల్య బాలుడికి లయన్స్ చేయూత



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పుట్టుకతో మూగ, చెవిటి అంగవైకల్యం గల కార్తీక్‌కు ఆపరేషన్ చేయించి లయన్స్ క్లబ్ ఆదర్శంగా నిలిచింది. నేరేడుచర్లకు చెందిన పేదరికంలో ఉన్న గుండు గురుమూర్తి, కృష్ణవేణి దంపతుల పుత్రుడు కార్తీక్‌కు చిన్నతనంలోనే మూగ, చెవిటి అంగవైకల్యంతో బాధపడుతుండగా వారు కడు పేద కుటుంబం వారు కావడం తో లైన్స్ క్లబ్ వారిని సంప్రదించగా నేరేడుచర్ల లయన్స్ క్లబ్ వారు హైదరాబాదులోని శ్రీ రావుస్ జూబ్లీహిల్స్ ఈఎన్టి హాస్పిటల్ వారిని సంప్రదించగా ఆరు నెలల్లో మూడు ఆపరేషన్లు చేయవలసి ఉన్నదని దానికి అంగీకరిస్తే హాస్పిటల్ వారు ఆపరేషన్ మూడుసార్లు ఆపరేషన్ చేసి చెవులో కాక్లెల్స్ ఇంప్లాంట్స్ అమర్చారు ఈ ఆపరేషన్లకు సుమారుగా 18 లక్షలు ఖర్చు అవుతుండగా లైన్స్ క్లబ్ వారు సంప్రదించి వారిని ఒప్పించి ఆ డబ్బు మొత్తాన్ని శ్రీ రావుస్ హాస్పిటల్ యాజమాన్యం ముఖ్యంగా డాక్టర్ సిరి యొక్క సహాయంతో కార్తీక్ ఆపరేషన్ చేయించడంలో సహాయం అందించినందుకు హాస్పటల్ వారికి నేరేడుచర్ల లైన్స్ క్లబ్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆరు నెలల కాలంలో ఈ పేద కుటుంబానికి కార్తీక్ ఆపరేషన్కు టెస్టుల కోసం మరియు ఆపరేషన్ తర్వాత వారి ఖర్చుల నిమిత్తం లైన్స్ క్లబ్ నేరేడుచర్ల వారి సహకారంతో మొత్తం 30 వేల రూపాయలను ఆ పేద కుటుంబానికి సేకరించి ఆదివారం వారికి అందజేశారు. కార్తీక్ చెవిటి మూగ ఆపరేషన్ సక్సెస్ అయి అతనికి మంచి జీవితం దేవుడు ప్రసాదించాలని లైన్స్ క్లబ్ తరఫున ప్రార్థిస్తు లైన్స్ క్లబ్ ఇటువంటి పేద వర్గాల ఆరోగ్యం కుటుంబాలకు తమ దృష్టికి వస్తే కచ్చితంగా ఇటువంటి సేవలను నేరేడుచర్ల లైన్స్ క్లబ్ అందిస్తుందని క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి మాజీ జోన్ చైర్మన్ ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి తెలియజేశారు. ఇక ముందు కూడా కార్తీక్కు ఆరోగ్యానికి తప్పకుండా ఆర్థిక సహాయాన్ని అందిస్తామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ అధ్యక్షులు క్రాంతి కుమార్ క్లబ్ ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ కోశాధికారి ఎస్.కె.యూసుఫ్ క్లబ్ సభ్యులు కీత కనకయ్య ఉప్పాల లక్ష్మారెడ్డి బోనగిరి అంజయ్య చిలక రాజు, శ్రీను, కార్తీక్, తల్లిదండ్రులు కొనతం రామనరసింహారెడ్డి పాల్గొన్నారు.

# ఉర్సు పోస్టర్‌ను ఆవిష్కరణ చేసిన బుర్రి శ్రీనివాస్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సమీపంలో గల హజరత్ సయ్యద్ లతీఫ్ షా ఉల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవాలకు కావలసిన ఏర్పాట్లు చేస్తున్నట్లు నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఉర్సు ఉత్సవాలకు సంబంధించి ఆదివారం ఉర్సు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ నెల 17 నుంచి జరిగే ఉర్సు ఉత్సవాలలో ప్రజలకి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా లోటుబాట్లు లేకుండా ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని దర్గా కమిటీని కోరారు. ఉర్సు ఉత్సవాలకు అన్ని రకాల సదుపాయాలు మున్సిపాలిటీ కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నవీన్ గౌడ్, ఇబ్రహీం, సయ్యద్ సమద్, ఉర్సు కమిటీ సభ్యులు ఇంతియాజ్ హుస్సేన్ చాన్ భాయ్, జియా, సయ్యద్ ఇర్ఫాన్, ఇనందర్ ముతవల్లీలు, సయ్యద్ సమీవుల్లా ఖాద్రి, సయ్యద్ గౌస్ ఉల్లాఖాద్రి, సల్మాన్ ఖాద్రి, సయ్యద్ ఉబేద్ ఖాద్రి, తబరేజ్ ఖాద్రి తదితరులు దర్గా కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వలిగొండ, మేజర్‌న్యూస్ : దసరా పండుగ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర పూర్వ విద్యార్థుల సేవాసమితి 1988-89 బ్యాచ్ వారు అధ్యక్షులు ఐటిపాముల ప్రభాకర్ ఆధ్వర్యంలో వలిగొండ మండల కేంద్రంలో చిన్ననాటి మిత్రులందరికీ కలుసుకోవడం జరిగింది. దసరా పండుగ సందర్భంగా అందరము కలుసుకొని జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా ఒకరినొకరు పలకరించుకుంటూ మా పిల్లల చదువులని కుటుంబం యొక్క ఆర్థిక సమస్యల గురించి గుర్తు చేసుకుంటూ జరిగింది. మా శ్రీ వెంకటేశ్వర పూర్వ విద్యార్థుల సేవా సమితి ఆధ్వర్యంలో అనేక హెల్త్ క్యాంపులు పెట్టడం జరిగింది. తోటి స్నేహితులకు ఆర్థిక సాయం కూడా చేసుకుంటూ హైస్కూల్లో చదివే విద్యార్థులకు ప్రోత్సాక బహుమతి కూడా ఇస్తున్నాం మా దృష్టికి వచ్చిన సమస్యలపై పరిష్కరిస్తాం ఈ విధంగా ప్రతి సంవత్సరం దసరా సందర్భంగా 28 సంవత్సరాల నుండి కలుసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాం రాజకీయ రంగాలలో కూడా రాణిస్తూ ప్రజా సమస్యలపై అడగడం జరుగుతుంది. ఈ విధంగా కలుసుకోవడం చిన్ననాటి మిత్రులు మిత్రులందరికీ ప్రత్యేక దసరా శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో ఐటిపాముల ప్రభాకర్, గంజి చండీ ప్రసాద్, రాచకొండ కిష్టయ్య, కొండూరు భాస్కర్, పైల మహేందర్ రెడ్డి, బొక్క మంగారెడ్డి, చెరుకు జంగయ్య, సూర్యనారాయణ, కే.జంగయ్య, మోహన్ రెడ్డి, ఆంజనేయులు, రాజయ్య, దొంతస్వామి, ఏమే బాలరాజ్, మార్గ భగవంతు, కూర రవి, గంజి వెంకటేశం, చిన్న కిష్టయ్య, గంగాధర్, నరసింహ, అబ్దుల్, సాదక్, కోనూరు శ్రీనివాస్, బాసెట్టి శ్రీధర్, కొమురెల్లి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

***శాలిగౌరారం :*** వారంతా చిన్ననాటి స్నేహితులు ఒకే చోటా చదువుకున్నారు. పదో



తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపార, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. శాలిగౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల 2005-2006 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆ లింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పించిన గురువులు జనార్దన్ రెడ్డి, కుశలవ రెడ్డి, గురువారావు, కృష్ణారెడ్డి, రామ్మూర్తి, రవిబాబు, శ్రీనివాస్ రెడ్డి, జాన్ విల్సన్, యాదమ్మ, సైదమ్మ, నాగభూషణంలను శాలువాతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతోసందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మెలుగూరి కృష్ణ, కే.మల్లేష్, నవీన్, రమేష్, నరేష్, ఎస్.కె నాగుల్ మీరా, కే.రమేష్, హేమాద్రి, రవి, సుభాషిని, పార్వతమ్మ, సంధ్యారాణి, నాగమ్మ మంజుల, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా మృతికి సిపిఐ సంతాపం

## నెల్లికంటి సత్యం

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మానవ హక్కుల ఉద్యమ నేత మేధావి ప్రొఫెసర్ సాయిబాబా మృతికి సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం సంతాపాన్ని తెలుపుతూ ప్రొఫెసర్ సాయిబాబా మానవ హక్కుల ఆదివాసుల పై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా గళం విప్పిన ఫాసిస్ట్ బిజెపి సాగిస్తున్న నిరంకుశ పాలన వ్యతిరేకంగా నిలబడ్డ మేధావి ప్రొఫెసర్ సాయిబాబా అని వారి మృతి చెందడం చాలా బాధాకరం అని అన్నారు.

# దసరా సెలవులు ముగియటంతో హైదరాబాద్‌కు జనం క్యూ



మోతే, మేజర్‌న్యూస్ : మోతే మండలం మామిల్లగూడెం గ్రామంలో గల సింగరేణిపల్లి టోల్ ప్లాజా వద్ద బారులు తీరిన వాహనాలు. దసరా సెలవులు తర్వాత జనం హైదరాబాద్‌కు పయనమయ్యారు. స్వగ్రామానికి వెళ్లిన జనం తిరుగుముఖం పట్టారు. ఉద్యోగ కార్యాలయాలు మరియు పాఠశాలలు రేపటి నుంచి మొదలు కానుండటంతో మళ్లీ నగరానికి తిరుగు ప్రయాణమయ్యారు. ఫాస్టాగ్ ఉన్నప్పటికీ కూడా వాహనాల సంఖ్య ఎక్కువగా ఉండటంతో వాహనాలకు సమయం పట్టింది. ఎనిమిది లెన్స్ ఉండగా ఐదు లెన్స్ తెరిచామని ట్రాఫిక్ పెరిగితే మిగతావి కూడా తెరుస్తామని సిబ్బంది తెలియజేయడం జరిగింది.

## ప్రొఫెసర్ జి.ఎన్.సాయిబాబ మరణానికి

# కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి



నూతనకల్, మేజర్‌న్యూస్ : గుండె సంబంధిత సమస్యలతో ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబ నిమ్స్ హాస్పిటల్‌లో శనివారం తుది శ్వాస విడిచారు. కాగా వారిని స్మరిస్తూ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలు వేసి, శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, సిపిఐ (ఎం.ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు పెద్దింటి రంగారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఎటువంటి ఆధారాలు లేకుండా 10 సంవత్సరాలు నాగపూర్ జైల్ లో పెట్టి క్రూరంగా కేంద్ర ప్రభుత్వం బాధించిందని,తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న సాయిబాబకు నిర్బంధ కాలంలో ఎలాంటి వైద్య సౌకర్యం కల్పించలేదన్నారు. మానసికంగా ఒత్తిడికి గురి చేసిందని, ఆరోగ్యం పూర్తిగా క్షీణించి పోవడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన దుర్మార్గ పద్ధతులే కారణమని అన్నారు.దీని ఫలితంగానే నేడు సాయిబాబాకు మరణం సంభవించిందని,దీనికి పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. జైల్‌లో ఉన్న కాలంలోనే తన తల్లి మరణించినా కనీసం కడ చూపు కూడా చూడనివ్వకుండా అమానవీయంగా వ్యవహరించిందని, బిజేపి ప్రభుత్వ ఫాసిస్ట్ చర్యల్లో భాగంగానే ప్రొఫెసర్ సాయిబాబ మరణమని అన్నారు.ఆయన పోరాట స్ఫూర్తితో అన్ని శక్తులు ఐక్యమై బీజేపీ ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడటమే ప్రొఫెసర్ సాయిబాబకు నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి దగ్గుల మల్లయ్య, క్రాంతి కుమార్, పులుసు సోమయ్య, రాములు, చీమల సోమయ్య, కూసు ఉప్పలయ్య, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.